పాలకుర్తి: సోమేశ్వరాలయంలో హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న సిబ్బంది

సోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.24.79లక్షలు

పాలకుర్తి, డిసెంబర్ 28 : పాలకుర్తిలోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ24,79,478 వచ్చినట్లు ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఆగస్టు 11 నుంచి డిసెంబర్ 28 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను గురువారం ఆలయ కల్యాణ మండపంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ భువనగిరి ఇన్‌స్పెక్టర్ బీ సుమతి పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా అమెరికా కరెన్సీ 40(325 డాలర్లు) నోట్లు వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది, మహబూబాబాద్ చెందిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

'విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి'

జనగామ చౌరస్తా, డిసెంబర్ 28 : నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర(బీ) వసతి గృహానికి చెందిన ఇంటర్ విద్యార్థి అనిమల్ల సాయికుమార్ ఈ నెల 23న రాయినిగూడెం వద్ద రైలు పట్టాలపై శవమై కన్పించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం మాట్లాడుతూ విద్యార్థి మృతిపై కుటుంబ సభ్యులకు పలు అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. సాయి కుమార్ స్నేహితుల ఫోన్ కాల్ డేటాను పరిశీలించాలని కోరారు. సమావేశంలో నాయకులు రాజేశ్, రవి, మోహన్, మహేందర్, భాస్కర్‌రెడ్డి, కనకరాజు, సురేశ్ పాల్గొన్నారు.

నేడు 4, 8, 9, 13 వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ

జనగామ చౌరస్తా, డిసెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన అభయ హస్తం ఐదు గ్యారెంటీల పథకం అమల్లో భాగంగా శుక్రవారం జనగామ పట్టణ కేంద్రంలోని 4, 8, 9, 13 వార్డుల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4వ వార్డుకు సంబంధించి హైదరాబాద్ రోడ్డులో ఉన్న సెయింట్ మేరీస్ హైస్కూల్, 8వ వార్డుకు సంబంధించి సిద్దిపేట రోడ్డులో ఉన్న అరబిందో ఆశ్రమం, 9వ వార్డుకు సంబంధించి గిర్నిగడ్డ ఏరియాలోని పాత ఎస్టీవో కార్యాలయం కమ్యూనిటీ హాల్, 13వ వార్డుకు సంబంధించి ధర్మకంచ అంబేద్కర్ భవనంలో లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అలాగే, శనివారం పట్టణ కేంద్రంలోని 1వ వార్డుకు సంబంధించి హనుమకొండ రోడ్డు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, 3వ వార్డుకు సంబంధించి హైదరాబాద్ రోడ్డు ఏకశిల డిగ్రీ కళాశాల, 5వ వార్డుకు సంబంధించి బాణాపురం వార్డు కార్యాలయం, 12వ వార్డుకు సంబంధించి వీవర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **CHERALA VASAVI** (New Name), previously called **VALUSA VASAVI, W/o. ANIL KUMAR** (Old Name), and R/o. H.No. 16-4-840/C, Shivanagar, Warangal City and District, -506002, T.S., India. and solemnly declare. both are same.

WANTED
jobs Apply Now!
★Wanted Experienced Lab-Technician, Pharmacist, PRO & Superwiser to Work at SRI SRI CARDIAC CENTER, Hanumakonda, Contact: 9966653521, 8639082085.
NTW-5682

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565



గుర్రపు నర్సింహారావు (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 28 : రోడ్డు ప్రమాదంలో మండలంలోని విశ్వనాథపురం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుర్రపు నర్సింహారావు(33) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి గుర్రపు నర్సింహారావు మండల కేంద్రం నుంచి స్వగ్రామమైన విశ్వనాథపురానికి బైక్‌పై వెళుతుండగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం సమీపంలో చెట్టుకు ఢీకొట్టి కిందపడిపోయాడు. రాత్రి వేళ కావడంతో ఎవరూ గుర్తించలేదు. గురువారం ఉదయం వాకింగ్ వెళ్లే వ్యక్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా, విశ్వనాథపురం గ్రామ అధ్యక్షుడు మృతి పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య, బీఆర్ఎస్ శ్రేణులు విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్ పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ప్రజాసంక్షేమానికి ఆరు గ్యారెంటీలు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- ప్రజాపాలన సభలో దరఖాస్తుల స్వీకరణ
- పలు చోట్ల పర్యవేక్షించిన అధికారులు

పాలకుర్తి/కొడకండ్ల/దేవరుప్పుల, డిసెంబర్ 28 : ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. గురువారం మండలంలో గోపాలపురంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో ఆమె పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరూ ఆరు గ్యారెంటీ పథకాలను దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలకు కూడా సమచారం ఇచ్చి వారు కూడా దరఖాస్తు చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. అధికారులు సమన్వయంతో ప్రజలకు పరిపాలన అందిస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కాగా, స్థానికంగా సోమయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు రూ.2లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. డీపీవో రంగాచారి, ఎంపీడీవో అశోక్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం గ్రామంతో పాటు దేవరుప్పుల మండలం చిప్పర్రాళ్ల బండ తండాలో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తి: గోపాలపురంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

జనగామ చౌరస్తా : 2వ వార్డు ప్రజా పాలన కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ శివలింగయ్య

దరఖాస్తు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

జనగామ చౌరస్తా/జనగామ రూరల్/లింగాలఘనపురం/దేవరుప్పుల : పట్టణ కేంద్రంలోని 2వ వార్డు ప్రెస్టన్ ఇనిస్టిట్యూట్‌తో పాటు పెంబర్తి, దేవరుప్పుల మండలంలోని బంజర తండా, లింగాల ఘన్‌పూర్ మండలం నెల్లుట్లలో 'ప్రజా పాలన' దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12 మండలాలతో పాటు ఒక మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారులు, అదనపు ప్రత్యేక అధికారులను నియమించి దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో లబ్ధిదారులు అధికంగా ఉన్నచోట ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి చివరి వరకూ దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. ప్రజాపాలన కేంద్రాల్లో ప్రజలకు సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎట్టిపరిస్థితుల్లో కూడా దరఖాస్తు ఫారాలను ప్రజా పాలన కేంద్రాల వద్దే తీసుకోవాలన్నారు. జిల్లాలోని జి రాక్స్ సెంటర్ల నిర్వాహకులు దరఖాస్తు ఫారాలను విక్రయించినా ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఇతర జిరాక్స్ ప్రతులకు అధిక ధరలు తీ సుకున్నా చర్యలు తీసుకుంటామ ని హెచ్చరించారు. కార్యక్రమం లో ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సుహాసిని, డీసీఎస్‌వో రో జారాణి, డీఈవో రాము, మున్సిపల్ కమిషనర్ రాము, డీఎంహో నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూం ఏర్పాటు..

ప్రజాపాలన కార్యక్రమంపై దరఖాస్తుదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూం 8716293880 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పలు మండలాల్లో..

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : జిల్లాలోని అన్ని మండలాల్లో ఐదు గ్యారెంటీల పథకం దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. బచ్చన్నపేట మండలం ఆలింపూర్‌లో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ విశాలాక్షి, మండల ప్రత్యేకాధికారి ఇస్మాయిల్, బచ్చన్నపేటలో డీఏవో వినోద్‌కుమార్, ఎంపీడీవో రఘురామకృష్ణ పర్యవేక్షించారు. తరిగొప్పుల మండల కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కూడా జడ్పీ సీఈవో, ఆర్డీవో పర్యవేక్షించారు. నర్మెట మండలం బొమ్మకూరు, ఆగాపేటలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ గ్రామ సభలను ప్రారంభించారు. అలాగే, గ్రామాల్లో డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి గ్రామ సభలను సందర్శించారు. మండల స్పెషల్ ఆఫీసర్ దామెదర్‌రావు, ప్రజాపాలన స్పెషల్ అధికారులు సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఖాజానయిమోద్దీన్ పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి, నిడిగొండ, రఘునాథపల్లి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. స్పెషల్ ఆఫీసర్ రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ యుగేందర్ ఎంపీడీవో ఆసీం, ఆర్ఐలు బలరాం పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలకేంద్రంతో పాటు ఉప్పుగల్లు గ్రామాల్లో గ్రామసభలకు ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి హాజరయ్యారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ ఆంజనేయులు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలంలోని మూడు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలను జనగామ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి పరిశీలించారు. అలాగే, పెంబర్తిలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డితో కలిసి ప్రజలకు దరఖాస్తులను పంపిణీ చేశారు. చిల్పూరు మండలంలోని చిల్పూరు, పల్లగుట్టలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులతోపాటు స్పెషల్ ఆఫీసర్ కోర్నెల్, అదనపు ఆఫీసర్ రమేశ్, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో మాధుసూదనాచారి, ఏపీవో మోహన్‌రావు, ఏపీఎం రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో మొదటి రోజు 298దరఖాస్తులు వచ్చినట్లు ప్రజాపాలన మండల అదనపు ప్రత్యేకాధికారి, జిల్లా వైద్యవిధాన పరిషత్ అధికారి డా. సుగుణాకర్‌రాజు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో వాసం రామ్మూర్తి, మండల ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి పరిశీలించారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : జిట్టగూడంలో దరఖాస్తు స్వీకరిస్తున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, డా.సుగుణాకర్‌రాజు

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలో ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ బేబీతో కలిసి దరఖాస్తులు తీసుకుంటున్న ఆర్డీవో రామ్మూర్తి

తరిగొప్పుల : అంకుషాపూర్‌లో తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈవో అనిల్ కుమార్

చిల్పూరు : పల్లగుట్టలో ప్రజా పాలన దరఖాస్తులను అందజేస్తున్న నాయకులు,ప్రజలు

రఘునాథపల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ యుగేందర్

నర్మెట : బొమ్మకూర్ ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ గోవర్ధన్

బచ్చన్నపేట : ఆలింపూర్‌లో ప్రజాపాలనలో మాట్లాడుతున్న తహసీల్దార్ విశాలాక్షి

జనగామ పట్టణంలో..

జనగామ చౌరస్తా : జనగామ పట్టణ కేంద్రంలోని 2, 11, 20, 21వ వార్డుల్లో తొలిరోజు లబ్ధిదారుల నుంచి 1611 దరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ చంద్రమౌళి తెలిపారు. ఇందులో 1311 దరఖాస్తులు ఐదు గ్యారెంటీల పథకానికి సంబంధించినవి కాగా, మరో 277 దరఖాస్తులు రేషన్‌కార్డు, ఇంటి స్థలానికి సంబంధించినవని ఆయన పేర్కొన్నారు. 2వ వార్డు ప్రెస్టన్ ఇనిస్టిట్యూట్‌లో 8 కౌంటర్లు, 11వ వార్డు ఇవాన్ డగ్లస్ స్కూల్‌లో ఆరు, 20వ వార్డు ఏకశిల పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆరు, 21వ వార్డు కుర్మ కుల సంఘం భవనంలో ఆరు కౌంటర్లను వేర్వేరుగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 2వ వార్డు దరఖాస్తు స్వీకరణ కేంద్రంలో లబ్ధిదారులకు పంపిణీ చేసే ఫారాలు అయిపోవడంతో జిరాక్స్ ఫారాలను అందజేసినట్లు పలువురు తెలిపారు. కాగా, దరఖాస్తు ఫారంలో కొత్తగా రేషన్ కార్డు, ఇంటి స్థలం కావాల్సిన వారికి కాలమ్ లేకపోవడంతో ప్రజలు కాస్త అయోమయానికి గురయ్యారు. ఆ తర్వాత ఉన్నతాధికారుల సూచనల మేరకు రేషన్ కార్డు, ఇంటి స్థలం లేని వారు తెల్ల కాగితంపై తమకు కావాల్సిన అర్జీని అధికారులకు సమర్పించారు. అలాగే, పట్టణ కేంద్రంలోని నాలుగు కేంద్రాల్లో అధికారులు ప్రజలకు సరిపడా కుర్చీలు సమకూర్చకపోవడంతో పలువురు మహిళలు నేలపై కూర్చొని తమ దరఖాస్తులను నింపుతూ ఇబ్బంది పడ్డారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునా లింగయ్య, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వేర్వేరుగా ప్రజా పాలన కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, కర్రె శ్రీనివాస్, జూకంటి లక్ష్మీ శ్రీశైలం, పాక రమ పాల్గొన్నారు.

21వ వార్డు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య

అక్కడ ఫుల్.. ఇక్కడ నిల్..

లింగాలఘనపురంలో ప్రజాపాలన గందరగోళం

లింగాలఘనపురం : మండలంలో చేపట్టిన ప్రజాపాలన గందరగోళంగా మారింది. నెల్లుట్లలో గ్రామ పంచాయతీ లెక్కల ప్రకారం 2222 రేషన్ కార్డులు ఉన్నాయి. రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం 1809 కార్డులున్నాయి. వీటి కోసం ప్రభుత్వం విడతల వారీగా బుధవారం రాత్రినుండి గురువారం ఉదయం వరకు 1600 దరఖాస్తు ఫారాలను అందించింది. అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తుల పంపిణీ కౌంటర్‌ను ఏర్పాటు చేసి, గ్రామ పంచాయతీ సమీపంలో గల ఖాళీ స్థలంలో 10కౌంటర్లను దరఖాస్తుల స్వీకరణకు వసతి కలిగించారు. దరఖాస్తు ఫారాలు తక్కువగా వచ్చాయని, ఈ ఒక్కరోజే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని గ్రామంలో ప్రచారం జరుగడంతో గ్రామస్తులు దరఖాస్తులు తీసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయానికి పరుగులు తీసి బారులు తీరారు. కిక్కిరిసిన లైనులో దరఖాస్తులు తీసుకోవడం ఒక ఎత్తైతే..వాటిని నింపడం..రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుల ప్రతులు జత చేయడం తదితర కారణాలతో సమయం పట్టింది. ఈ నేపథ్యంలో దరఖాస్తుల స్వీకరణకు గంటల తరబడి అధికారులు కౌంటర్లలో వేచి చూశారు. తీసుకునే ప్రాంతంలో వందల సంఖ్యలో గ్రామస్తులుండడం..కౌంటర్లు కాళీగా ఉండడంతో ఉదయం 9 గంటల తరువాత..జిల్లా ఉన్నతాదికారులు జిరాక్స్ ప్రతులతో దరఖాస్తులు స్వీకరించండీ అంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో నెల్లుట్ల, కుందారంలో జిరాక్స్ ప్రతులతో అందించిన దరఖాస్తులను మండల అధికారులు అనుమతించారు. తీరా సాయంత్రం 4గంటల ప్రాంతంలో సందర్శించిన కలెక్టర్ శివలింగయ్య జిరాక్స్ దరఖాస్తులను తిరస్కరించాలని ఆదేశించడంతో అప్పటికే చాలా దరఖాస్తులు తీసుకున్న మండల అధికారులు తలలు పట్టుకున్నారు. జిరాక్స్ దరఖాస్తులను ఏరే పనిలో పడడంతో పాటు, ఆయా దరఖాస్తుదారులకు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలనే సమాచారం అందించడంలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనప్పటికీ దరఖాస్తుల స్వీకరణలో గందర గోళం ఏర్పడింది.

లింగాలఘనపురం : నెల్లుటలో దరఖాస్తు ఫారాల కోసం బారులు తీరిన ప్రజలు

లింగాలఘనపురం : దరఖాస్తుదారుల కోసం ఎదురుచూస్తున్న సిబ్బంది

దొరకని దరఖాస్తు ఫారాలు

జనగామ రూరల్ : మండలంలోని పెంబర్తి, వడ్లకొండ గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణకు అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు, కానీ, అనుకున్నంత జనాలు రాలేదు. వచ్చిన ప్రజలకు సరిపడా దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. వెంటనే జిరాక్స్ సెంటర్‌కు వేళ్లి తీసుకువచ్చి లబ్ధిదారులకు అందజేశారు. కాగా వచ్చిన వారికి తాగునీరు సౌకర్యం కూడా కల్పించలేదు. కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

పెంబర్తిలో 'ప్రజాపాలన'కు తక్కువగా వచ్చిన లబ్ధిదారులు

విధులకు హాజరు కాలేము

డీటీకి రెవెన్యూ ఉద్యోగుల వినతి

బచ్చన్నపేట, డిసెంబర్ 28 : ఐదు నెలలుగా తమకు వేతనాలు అందలేదని, దీంతో పాటు ఐడీ కార్డులు ఇవ్వలేదని, అందుకే ఇక నుంచి విధులకు హాజరు కాలేమని బచ్చన్నపేటలో వీఆర్‌వో నుంచి ప్రమోషన్‌లో వచ్చిన జూనియర్, రికార్డు అసిస్టెంట్లు అదర్‌స్టాఫ్, చైన్‌మెన్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం డీటీకి వినతి పత్రం అందజేశారు. వేతనాలు అందించక పోవడంతో తమ కుటుంబాలను వెల్లదీయడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. అప్పులు తెచ్చుకుని డ్యూటీలకు వస్తున్నామని చెప్పారు. అందుకే తమకు వేతనాలతోపాటు ఐడీ కార్డులు వచ్చే వరకూ విధులకు రామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జీ శ్రీనివాస్, సరిత, రాజపోశయ్య, రవి, రజిత, గంగా స్వరూప, సులోచన, సువర్ణ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

డీటీకి వినతి పత్రం అందిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

ఒక్క దగ్గర ఆధార్.. మరో చోట రేషన్ కార్డు

పాలకుర్తి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజలు ఎంతో ఉత్సాహంగా దరఖాస్తు చేసుకున్నప్పటికీ అంతే నిరుత్సాహంతో ఉన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల కోసం తొలి రోజు నిర్వహించిన గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. బతుకు దెరు వు కోసం సొంత ఊరు నుంచి వచ్చి మండలం లో పలు గ్రామాల్లో ఉపాధి కోసం స్థిర పడ్డారు. ఎంతో కాలంగా ఇంటి అద్దెలో ఉంటూ ఆధార్ కార్డు అడ్రస్‌ను కూడా మార్చుకున్నారు. అయితే, రేషన్ కార్డు అడ్రస్ మారకపోయినా ఎక్కడైనా రేషన్ పొందవచ్చుననే వెసులుబాటు ప్రభుత్వం కల్పించడంతో దానిపై పెద్దగా దృష్టి పెట్టలేదు. ఇప్పుడు గ్రామసభలో ఆరు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలంటే ఆధార్‌కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా జత చేసుకోవాలని నిబంధన పెట్టారు. అయితే, ఆధార్ కార్డు అడ్రస్ ఒక్క దగ్గర, రేషన్ కార్డు అడ్రస్ మరో చోట ఉండడంతో పలువురు ఎలా దరఖాస్తు చేసుకోవాలో అర్థంకాని ప రిస్థితి నెలకొంది. విషయాన్ని అధికారులు దృష్టికి తీసికెళితే తమకే తెలియదని సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రశ్నలకు అధికారులు పూ ర్తి సమాచారం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

రేపు జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్రశర్మ

జనగామ చౌరస్తా, డిసెంబర్ 28 : జనగామ జిల్లా కోర్టు ఆవరణలో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డీ రవీంద్ర శర్మ గురువారం ఒక ప్రకటనలో కోరారు. కక్షిదారులు తమ సివిల్, క్రిమినల్, న్యూసెన్స్, చీటింగ్, పిటీ, యాక్సిడెంట్, వివాహ, కుటుంబ తగాదా, చిట్‌ఫండ్, ఎల్జక్షినిటీ, బ్యాంకు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

జనగామ పట్టణంలోని ప్రెస్టన్ పాఠశాలలో దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు

జనగామ పట్టణంలోని 21వ వార్డులో ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు

విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేత

జఫర్‌గఢ్, డిసెంబర్ 28 : మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పూర్వ విద్యార్థులు స్పోర్ట్స్ యూనిఫాం అందజేశారు. పాఠశాలలో 1992-93లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.40 వేలు విలువ జేసే టీ షర్ట్స్, ట్రాక్ ప్యాంట్లను సుమారు 100 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ స్పోర్ట్స్ యూనిఫాంలను అందించిన పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లాచారి, పూర్వ విద్యార్థులు పల్లె శ్రీనివాస్‌రెడ్డి, వీరస్వామి, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవి, గిరిజ, ప్రభాకర్, వేణు, సిరాజ్, కరణశ్రీ, శంకర్, యాదగిరి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూనూరులో దాతలు అందించిన స్పోర్ట్ యూనిఫాంతో విద్యార్థులు

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రఘునాథపల్లి బ్రాంచ్, జనగాం జిల్లా. రీజినల్ ఆఫీస్: భువనగిరి, హెడ్ ఆఫీస్: వరంగల్
అకౌంట్ నం. HL 73100061285
రుణగ్రహీతకు డిమాండ్ నోటీసు
దిగువ రుణగ్రహీత శ్రీ బోయిని ఉప్పలయ్య తండ్రి యాదగిరి, ఇంటి నం. 6-